# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

హైదరాబాద్
ఆదివారం
10-03-2024

వెల రూ.4/-
సంపుటి: 272 సంచిక: 15
పేజీలు: 04

Editor: Vanam Nagaiah




# స్వయం సాధికారతే ఆమె లక్ష్యం

**భర్త ఆలోచనలకు తోడై స్వయం ఉపాధిలో అడుగులు**

**మహిళా సాధికారతలో యువతకు స్ఫూర్తిగా అనూష**

**మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం**

ఖమ్మం ప్రత్యేక ప్రతినిధి, కెరటం న్యూస్

ఎవరో వస్తారు ఏదో చేస్తారని, ఏదో కల్పిస్తారు అని ఎదురు చూడకుండా జీవితం నేర్పిన అనుభవంతో సాధారణ మహిళగా గృహిణిగా ఉన్న ఆమె భర్త ఆలోచనలకు తోడై స్వయం ఉపాధితో స్వావలంబన దిశగా అడుగులు వేస్తున్నారు.. ఆలోచనలు ఆచరణలో పెడితే కాదేది జీవనానికి అనర్హం అన్న రీతిలో తనకు తెలియని ఏమాత్రం అనుభవం లేని డిజైనింగ్ రంగాన్ని అలవోకగా నిర్వహిస్తూ భర్త అడుగుల్లో అడుగులు వేస్తూ అన్యోన్య దాంపత్య జీవనానికి ఎటువంటి ఆటంకం లేకుండా తాము బతకడంతో పాటు మరో ఇరువురికి ఉపాధిని కల్పిస్తున్న చప్పిడి అనూష పై కెరటం న్యూస్ అందిస్తోన్న ప్రత్యేక కథనం. మిగతా 2లో..

# మా ప్రభుత్వాన్ని కూల్చే మొనగాడున్నడా?

## టచ్ చేస్తే మా కార్యకర్తలు గొయ్యిలో పాతిపెడతరు..

- కేసీఆర్ ఫాంహౌస్‌లో ఇటుక పెళ్లలూ మిగలవు
- లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో డిపాజిట్లు వస్తాయేమో చూసుకోండి
- అభివృద్ధిని అడ్డుకుంటే నగర బహిష్కరణ..
- డబుల్ డెక్కర్ కారిడార్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్



హైదరాబాద్, కెరటం న్యూస్-మార్చి 9:

కార్యకర్తల కష్టంతో.. సంపూర్ణ మెజారిటీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే మొనగాడు ఈ రాష్ట్రంలో ఉన్నాడా!? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీకి వచ్చి మాట్లాడే దమ్ము లేదని, తమ కళ్లల్లోకి చూసే ధైర్యం లేదని, కానీ, సర్కారు ఆరు నెలల్లో కూల్తదని, మూడు నెలల్లో పోతదని అంటున్నారని మిగతా 2లో..



# ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు

- గతేడాది 14 శాతం అధికంగా వర్షాలు పడ్డాయి
- కాళేశ్వరం నిర్లక్ష్యంతోనే పొలాలు ఎండుతున్నాయి
- రాజన్నసిరిసిల్లలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

సిరిసిల్ల, కెరటం న్యూస్-మార్చి 09:

తెలంగాణలో పొలాలు ఎండుతున్నాయి.. మోటార్లు కాలుతున్నాయి.. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కె.తారక రామారావు మిగతా 2లో..




# ఎన్‌డీఏలోకి టీడీపీ-జనసేన

## మూడు పార్టీల మధ్య పొత్తులు ఖరారు

- అమిత్‌షాతో సుదీర్ఘంగా చర్చించిన చంద్రబాబు
- భేటీలో పాల్గొన్న జనసేనాని పవన్ కళ్యాణ్..

న్యూఢిల్లీ, కెరటం న్యూస్-మార్చి9:

ఎన్‌డిఏలోకి తెలుగుదేశం పార్టీ చేరిక దాదాపు ఖరారు అయ్యింది. ఈ విషయంపై త్వరలోనే ఓ ప్రకటన రానుంది. అమిత్‌షాతో టిడిపి, జనసేన నేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ భేటీ అయ్యాక మార్గం సుగమం అయ్యింది. నేషనల్ డెమోక్రటిడ్ అలయెన్స్ (ఎన్డీఏ) కూటమిలో చేరాలని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌ను అమిత్ షా ఆహ్వానించారు. మిగతా 2లో..



# 21 శాతం ఆర్టీసీ ఉద్యోగులకు ఫిట్‌మెంట్

## జూన్ 1న ఇచ్చే మేనెల జీతంతో చెల్లింపు

ఏడేళ్ల బకాయిలు మాత్రం పదవీ విరమణ సమయంలో వడ్డీ లేకుండా ఆ బకాయిలు చెల్లింపు..

2



# వ్యవసాయ భూములకే రైతుబంధు


- కొండలు, గుట్టలకు ఇచ్చేది లేదన్న భట్టి
- 12న మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల పథకం

2

# 70ఏళ్లలో చేయలేని పనులు పదేళ్లలో చేశాం

- ఈశాన్య రాష్ట్రాల్లో రూ.55వేల కోట్ల విలువైన పనులకు శ్రీకారం చుట్టిన ప్రధాని నరేంద్ర మోదీ

2






# 65 ఐటీఐల్లో స్కిల్ సెంటర్లు

## టాటా గ్రూపుతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం

- రూ.2,700 కోట్లతో 2024-25 నుంచి కొత్త ప్రాజెక్టు
- టాటా టెక్నాలజీస్ ప్రతినిధులతో సీఎం రేవంత్ భేటీ..
- హాజరైన డిప్యూటీ సీఎం భట్టి, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు..

హైదరాబాద్, కెరటం న్యూస్-మార్చి 09:

రాష్ట్రంలోని ఐటీఐ కళాశాలలను అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాలుగా (స్కిల్లింగ్ సెంటర్లు) తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అడుగు ముందుకేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 65 ప్రభుత్వ ఐటీఐ కళాశాలల్లో స్కిల్లింగ్ సెంటర్ల ఏర్పాటుకు టాటా టెక్నాలజీస్‌తో ఎంవోయూ కుదుర్చుకుంది. శనివారం సచివాలయంలో టాటా టెక్నాలజీస్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతా 2లో..

## ఆర్టీసీ ఉద్యోగులకు 21శాతం ఫిట్‌మెంట్

(మొదటి పేజీ తరువాయి..)

కోసారి వేతన సవరణ జరగాల్సి ఉంటుంది. 2013 వేతన సవరణ తర్వాత 2017లో, మళ్లీ 2021లో జరగాల్సి ఉంది. ఈ రెండూ అప్పటి నుంచి పెండింగ్‌లో ఉన్నాయి. 2017 వేతన సవరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ కార్మిక సంఘాలు 2018లో సమ్మె నోటీసు ఇచ్చాయి. అప్ప టి ఆర్థిక పరిస్థితి సరిగా లేదన్న ఉద్దేశంతో ప్రభు త్వం దాన్ని అమలు చేయలేదు. కార్మిక సంఘాలతో చర్చించేందుకు నాటి మంత్రి కడియం శ్రీహరి ఆధ్వర్యంలో ఆరుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసింది. పలు దఫాల చ ర్చల అనంతరం 16 శాతం మధ్యంతర భృతిని కమిటీ ప్రకటించింది. 2018 జూన్ నుంచి అది కొనసాగుతోంది. ఈలోపు 20 21లో మరో వేతన సవరణ గడువు దాటి పోయింది. గత కొన్ని రోజులుగా కార్మిక సంఘాల నేతలు ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనంతోపాటు బకాయిల చెల్లింపుపై ఒత్తిడి చేస్తూ వస్తున్నారు. త్వరలో పార్ల మెంటు ఎన్నికలు కూడా ఉండటంతో ప్రభుత్వం, ఒక వేతన సవరణను అమలు చేయాలని నిర్ణయించింది. ఈమేరకు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం బస్‌భవన్‌లో ప్రకటించారు.

## 65 ఐటీఐల్లో స్కిల్ సెంటర్లు

(మొదటి పేజీ తరువాయి..)

సమావేశమయ్యారు. సీఎంతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో అధికారులు ఎంవోయూ పత్రాలపై సంతకాలు చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉపాధి శిక్షణ శాఖ స్పెషల్ సీఎస్ రాణి కుముదిని, టాటా టెక్నాలజీస్ ప్రెసిడెంట్ పవన్ భగేరియాతో పాటు ఇతర ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వివిధ రంగాల్లో విస్తరిస్తున్న పరిశ్రమల అవసరాలకు, ఇప్పుడున్న కోర్సులకు మధ్య భారీ అంతరముందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ అంతరాన్ని తగ్గించి యువతకు ఉపాధి అవకాశాలను అందించే కోర్సులు అందుబాటులోకి తీసుకువచ్చే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.2700 కోట్ల ఖర్చుతో ఐటీఐలలో ఈ ప్రాజెక్టును అమలు చేస్తోంది. అవసరమైన వర్క్‌షాప్‌ల నిర్మాణం, యంత్రపరికరాల సామగ్రితో పాటు శిక్షణను అందించే ట్యూటర్ల నియామకాన్ని టాటా టెక్నాలజీస్ చేపడుతుంది. ప్రాజెక్టులో భాగంగా ఐటీఐలలో కొత్తగా 9 లాంగ్ టర్మ్, 23 షార్ట్ టర్మ్ కోర్సులు ప్రవేశపెడతారు. అన్ని రంగాల్లో యువత ఉపాధి అవకాశాలందించే నైపుణ్య అభివృద్ధి కోర్సులను ఎంపిక చేశారు. ప్రతి ఏడాదీ వీటితో 9000 మందికి అడ్మిషన్లు కల్పిస్తారు. దాదాపు లక్ష మందికి షార్ట్ టర్మ్ కోర్సుల ద్వారా శిక్షణను అందిస్తారు. ఈ విద్యా సంవత్సరం (2024%--%25) నుంచే ఈ ప్రాజెక్టు అమలుకు సన్నాహాలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అక్టోబర్ నుంచి మొదలయ్యే అకడమిక్ సెషన్‌కు వర్క్ షాప్‌లను అందుబాటులో ఉంచాలని, సరిపడేంత మంది ట్యూటర్లను నియమించాలని ముఖ్యమంత్రి టాటా టెక్నాలజీ ప్రతినిధులకు సూచించారు. కేవలం శిక్షణనివ్వటమే కాకుండా యువతకు ఉపాధి కల్పించేందుకు క్యాంపస్ ప్లేస్‌మెంట్లపై దృష్టి పెట్టాలని, ప్రత్యేక ప్లేస్‌మెంట్‌సెల్ ఏర్పాటుకు సహకరించాలని సీఎం రేవంత్ సూచించారు.


## 70 ఏళ్లలో చేయలేని పనులు పదేళ్లలో చేశా

ఈటానగర్, కెరటం న్యూస్-మార్చి9: ఎన్నికల్లో విజయం కోసం కాదు.. ప్రజల అభివృద్ధి కోసమే పనిచేస్తానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రెండు రోజుల ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో భాగంగా శనివారం అరుణాచల్ ప్రదేశ్ కు చేరుకున్న ప్రధాని.. ఈటానగర్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. నార్త్ ఈస్ట్ లో మోడీ గ్యారంటీ ఫలితాలు కనిపిస్తున్నాయన్నారు. మోడీ గ్యారంటీ అంటే ఏంటో అరుణాచల్ వస్తే తెలుస్తుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి 2014 వరకు ఈశాన్య ప్రాంతంలో దాదాపు 10వేల కిలోమీటర్ల జాతీయ రహదారిని నిర్మించారని.. కాని, మేము10 ఏళ్లలోనే ఈశాన్య ప్రాంతంలో 6వేల కిలోమీటర్లకు పైగా జాతీయ రహదారిని నిర్మించామని చెప్పారు. కాంగ్రెస్ 70 ఏళ్ల పాలనలో చేయలేని పనులను తాను 10 ఏళ్లలో చేశామన్నారు. సరిహద్దు గ్రామాలను కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. నార్త్ ఈస్ట్ లో రూ.55వేల కోట్ల విలువైన పనులను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. త్వరలో జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీఏ 400 స్థానాల్లో గెలుస్తుందని.. మూడోసారి కూడా తమదే అధికారమని ప్రధాని అన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో రూ.55,600 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా అరుణాచల్ ప్రదేశ్‌లోని 35 వేల పేద కుటుంబాలకు శాశ్వత ఇళ్లు లభించాయని చెప్పారు. దీంతోపాటు అరుణాచల్, త్రిపురలో వేలాది కుటుంబాలు నీటి కనెక్షన్లు పొందాయని అన్నారు. దీంతోపాటు ఈశాన్య రాష్ట్రాల్లో కనెక్టివిటీకి సంబంధించిన అనేక ప్రాజెక్టుల శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు జరిగాయని వెల్లడించారు. ప్రారంభించిన వాటిలో సెలా టన్నెల్ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన (13000 అడుగులు) ప్రాంతంలో నిర్మించిన పొడవైన సొరంగం ఉంది. ఇది అరుణాచల్ ప్రదేశ్‌లోని వెస్ట్ కమింగ్, తవాంగ్ జిల్లాలను కలుపుతుంది. చేరుకోవడానికి ఇదే ఏకైక మార్గం కావడం విశేషం. అరుణాచల్ ముఖ్యమంత్రి పెమా ఖండూ ప్రధాని మోదీకి బహుమతి ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ఇండియా-చైనా సరిహద్దులోని తూర్పు సెక్టార్‌లో నిర్మించిన సేలా టన్నెల్ ను శనివారం ప్రధాని మోదీ ప్రారంభించారు. అరుణాచల్ ప్రదేశ్ రాజధాని ఈటానగర్‌లో నిర్వహించిన 'వికసిత్ భారత్- వికసిత్ నార్త్ ఈస్ట్' కార్యక్రమంలో ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు. ప్రపంచంలోనే పొడవైన రెండు వరుసల టన్నెల్‌గా ఇది గుర్తింపు పొందింది. సేలా టన్నెల్‌ను సముద్ర మట్టానికి 13వేల అడుగుల ఎత్తులో పర్వతాల మధ్య నిర్మించారు. ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లో అయినా బాలిపారా-చారిదౌర్-తవాంగ్ రహదారిలో అనుసంధానం కోల్పోకుండా ఉండే లక్ష్యంతో దీనిని ఏర్పాటు చేశారు. సరిహద్దు రహదారుల సంస్థ ఈ రెండు వరుసల టన్నెల్‌ను నిర్మించింది. ఈ ప్రాజెక్టులో రెండు సొరంగాలు ఉన్నాయి. టన్నెల్-1 సింగిల్ ట్యూబ్‌తో 1,003 మీటర్ల పొడవుండగా.. టన్నెల్-2 రెండు సొరంగమార్గాలతో 1,595 మీటర్ల పొడవు కలిగి ఉంది. రెండింటిని కలిపే రోడ్డు పొడవు 1200 మీటర్లు. టన్నెల్-2 సొరంగమార్గాల్లో ఒకటి సాధారణ ట్రాఫిక్‌కు, మరొకటి ఎమ్జ్గ÷న్సీ సర్వీసులకు కేటాయించారు. పర్వతాల మధ్య సేలా పాస్‌కు 400 మీటర్ల దిగువన ఈ నిర్మాణం చేపట్టారు. ఈ టన్నెల్ వల్ల చలికాలంలో కూడా రాకపోకలకు ఎలాంటి అంతరాయం ఉండదు. భారత్-చైనా సరిహద్దులో ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లో అయినా ఆయుధాలు, బలగాలను వేగంగా తరలించేందుకు ఉపయుక్తంగా ఉంటుంది. సరిహద్దు ప్రాంత ప్రజలకు సామాజిక-ఆర్థిక ప్రయోజనాన్ని చేకూర్చనుంది. దీంతో తవాంగ్-దిరాంగ్ ప్రాంతాల మధ్య 12 కిలోమీటర్ల మేర దూరం తగ్గనుంది. 90 నిమిషాల ప్రయాణ సమయం ఆదా అవుతుంది. ఈ టన్నెల్ మెరుగైన భద్రతా సామర్థ్యాన్ని కలిగి ఉంది. వెంటిలేషన్ వ్యవస్థలు, లైటింగ్, అగ్నిమాపక పరికరాలు వంటి అధునాతన సదుపాయాలను సొరంగాల్లో ఏర్పాటు చేశారు. 2019 ఫిబ్రవరి 9న ప్రధాని నరేంద్రమోదీ ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. దీనికోసం ప్రభుత్వం రూ.825 కోట్లు వెచ్చించింది. అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ చైనా సరిహద్దుల్లో ఉంటుంది. ఈ సొరంగమార్గంతో అత్యవసర పరిస్థితుల్లో భారత దళాలు త్వరితంగా సరిహద్దులకు చేరుకునే అవకాశం కలిగింది. చైనా సరిహద్దులు ఎత్తుగా ఉండటంతో డ్రాగన్ బలగాలు సుల భంగా భారత దళాల కదలికలను కనిపెట్టగలవు. అయితే సొరంగమార్గం అందుబాటులోకి రావడంతో వారికి ఆ అవకాశం మూసుకుపోయింది.

# స్వయం సాధికారతే ఆమె లక్ష్యం..

(మొదటి పేజీ తరువాయి..)



చప్పిడి అనూష అలియాస్ ఇర్రి అనూష, భర్త చప్పిడి వెంకట్రావు ప్రింట్ మీడియా రంగంలో తెలంగాణ ఉమ్మడి రాష్ట్రంలో ప్రధాన పత్రికలుగా ఉన్న ఈనాడు నమస్తే తెలంగాణ పత్రికల్లో పత్రికలలో అడ్వర్టైజ్మెంట్ విభాగంలో సుదీర్ఘకాలం పనిచేశారు. అననుకూల పరిస్థితుల నేపథ్యంలో ఉద్యోగ బాధ్యతల నుండి బయటకు వచ్చిన ఈయనకు కొద్ది రోజులపాటు బ్రతుకే భారంగా మారింది. అప్పటి వరకు తనతో సాయం పొందిన వారెవరు వారెవరు కనీసం పలకరించే పరిస్థితులు కూడా లేకపోవడంతో బ్రతుకు భారంగా మారింది. ఆ సమయంలో తమకు సంబంధం లేని హోటల్ మేనేజ్మెంట్ రంగంలో రుణాన్ని తీసుకొని ఓ రెస్టారెంట్ ఏర్పాటు చేసుకొని స్వయం ఉపాధిలో అడుగుపెట్టారు.. కొంతకాలం హ్యాపీగా సాగిన ఈ బతుకు జీవనంలో కరోనా మహమ్మారి కరోనా మహమ్మారి సృష్టించిన భయానక పరిస్థితుల ప్రభావం అంతంత మాత్రంగా ఉన్న వేరే ఆర్థిక పరిస్థితిపై తీవ్రప్రభావాన్ని చూపించింది. అంతా పరిస్థితుల్లో కూడా తనతో పాటు నాలుగు కుటుంబాలకు ఉపాధి కల్పించి బాసటగా నిలిచిన వీరు తప్పని పరిస్థితిలో తాము నెలకొల్పిన రెస్టారెంట్ను మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

### కష్టాల్లో మార్గం చూపిన ఆలోచన..

జీవనంలో పరిస్థితులు నేర్పిన అనుభవం ఆర్థికంగా కుటుంబాన్ని నిలబెట్టుకోవాలన్న ఆలోచన ల దొంతరల నుండి వచ్చిన ఓ మెరుపులాంటి ఉపాధి మార్గం సోషల్ మీడియా వేదికగా ప్రచార రంగం న్యూ ఏర్పాటు చేయాలన్న తలంపు. వచ్చిన ఆలోచన తడువుగా తన అనుభవాన్ని రంగరిస్తూ ఖమ్మం సోషల్ మీడియా వేదికగా తన భార్య చప్పిడి అనూషను యజమానురాలుగా చేస్తూ రెండేళ్ల క్రితం ప్రారంభించిన ప్లాట్ ఫాం వీరి జీవితంలో సంతోషాలకు నెలువుగా మారింది.

కేవలం పదవ తరగతి వరకే విద్యను అభ్యసించిన అనూష ఏమాత్రం అనుభవం లేని కనీస ప్రవేశం లేదు కనీస ప్రవేశం లేని యాడ్ డిజైనింగ్ రంగంలో తాను ఉపాధి కల్పించిన ద్వారా నేర్చుకుని తాను కూడా భర్త వెంకట్రావు ఆలోచనల్లో సగభాగాన్ని భారాన్ని బాధ్యతను నిర్వహిస్తూ దాంపత్య జీవితంలో అడుగుపెట్టేముందు సప్తపదిలో చేసిన ప్రమాణాలను తూ.చ తప్పకుండా వ్యవహరిస్తూ చదువుతూనే చదువు ఉంటేనే డబ్బులు సంపాదించవచ్చు, ఉద్యోగం చేస్తేనే జీవితం అనేది సరికాదని మనలో ఉన్న ఆలోచనలను సరైన మార్గంలో ఆచరణలో పెడితే తాము బతకడమే కాకుండా తమ తోటి వారికి కూడా సహాయంతో పాటు జాతనైన రీతిలో ఉపాధిని కల్పి ంచేందుకు నిరూపించింది అనూష.

వీరి దాంపత్య జీవితంలో ఎదుర్కొన్న ఆటుపోట్లను తమ పిల్లలు మేఘచరణ్ తేజ(16) రవీంద్రనాథ్ ఠాగూర్(13) పై పడకుండా వారిని ఉన్నత చదువులు చదివి%శీ%చి ఉన్నత స్థితిలోకి చేర్చాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు. సనాతన కుటుంబ వ్యవస్థను వైవాహిక బంధాలను ఆర్థిక అంశాలతో ముడిపెట్టి క్షణికమైన నిర్ణయాలతో చిన్నా భిన్నం చేసుకుంటూ చిద్రమవుతున్న ప్రస్తుత సమాజంలో ఆచారాలకు సాంప్రదాయాలకు గౌరవంగా నిలుస్తూ తన కుటుంబానికి, ప్రత్యేకించి తన భర్తకు అన్ని సమయాల్లో బాసటగ నిలిచి అడుగులేస్తున్న చప్పిడి అనూష నేటి మహిళలకు యువతులకు ఆలోచన లను స్ఫురించే మార్గదర్శి అనడంలో అతిశయోక్తి లేదు.

# మా ప్రభుత్వాన్ని కూల్చే మొనగాడున్నడా?

(మొదటి పేజీ తరువాయి..)

కేసీఆర్‌ను ఉద్దేశించి దుయ్యబట్టారు. "దోచుకుని దాచుకున్న డబ్బుతో ఏమైనా చేయవచ్చనే భ్రమలో ఉన్నవారే ప్రభుత్వాన్ని కూలగొడతామని అంటున్నారు. ఒకవేళ పడగొట్టాలనే ఆలోచన చేస్తే ఇక్కడికి కూతవేటు దూరంలోనే ఫాంహౌజ్ ఉంది. కాంగ్రెస్ కార్యకర్తలు అనుకుంటే ఫాంహౌజ్ గోడలు కాదు ఇటుక పెళ్లలు కూడా మిగలవు బిడ్డా. మా కార్యకర్తలు తలచుకుంటే గొయ్యి తీసి పాతి పెడతారు. మేం మంచోళ్లం కాబట్టే మీరు ఇంకా బజార్లో తిరుగుతున్నారు. ప్రతిపక్షంలోనే భయపడలేదు. ఇప్పుడు అధికారం మాదే. మాతో పెట్టుకుంటే ఒళ్లు చింతపండు అయితది" అని హెచ్చరించారు. ప్రజల తరఫున పోరాడినందుకే 64 మంది ఎమ్మెల్యేలతో సంపూర్ణమైన మెజారిటీతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. సికింద్రాబాద్ నుంచి బోయినపల్లి పాల డెయిరీ వరకూ రూ.1,580 కోట్లతో నిర్మించనున్న డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌ను కండ్లకోయ వద్ద సీఎం రేవంత్ రెడ్డి శనివారం ప్రారంభించారు. అక్కడే మహిళా స్వయం సహాయక సంఘాలతో ఆత్మీయ సమ్మేళనం, ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. అలాగే, బైరామల్‌గూడ చౌరస్తాలో రూ.194 కోట్లతో నిర్మించిన సెకండ్ లెవల్ వంతెనను ప్రారంభించారు. ఉప్పల్ నల్ల చెరువు, నాచారం పెద్ద చెరువు వద్ద నిర్మించిన రెండు మురుగు నీటి శుద్ధి కేంద్రాలను ప్రారంభించారు. చివరిగా, శనివారం సాయంత్రం మేడ్చల్‌లో ఏర్పాటు చేసిన ప్రజా దీవెన సభలో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. "దళితుడైన భట్టి విక్రమార్క సీఎల్పీ నాయకుడిగా ఉంటే ఆరు నెలలు కూడా ఉండనియ్యలే. డజను మంది ఎమ్మెల్యేలను చేర్చుకుని సీఎల్పీ పదవి కూడా గుంజుకున్నరు. ఈరోజు రైతుబిడ్డ ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చుంటే మీ కడుపు కాలుతుందా!? కళ్లు మండుతున్నయా? కడుపు కాలి, కళ్లు మండి మమ్మల్ని ఏమైనా చేయాలని చూస్తే మా కార్యకర్తలు కళ్లలో కారం పెట్టి కొడతరు. దోచుకున్న, దాచుకున్న సొమ్ముతో సంతలో పశువులు కొన్నట్టు కొందామని అనుకుంటే మీ పప్పులు ఉడకవు. ఎవరన్నా మీతో కలిసినా.. మాట్లాడినా.. రాష్ట్ర ప్రజలు సామాజిక బహిష్కరణ చేస్తరు" అని మండిపడ్డారు. ధర్నా చౌక్ వద్దన్న వారు నేడు అదే ధర్నా చౌక్ వద్ద ధర్నాలు చేస్తున్నారని సీఎం రేవంత్ దుయ్యబట్టారు. మహిళా రిజర్వేషన్లపై కవిత మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. "మహిళలకు 12 శాతం ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని బెంజి కార్లో తిరుగుతూ బతుకమ్మలు ఆడే కవిత అంటోంది. 28 వేల ఉద్యోగాల్లో 43 శాతం మహిళలకు ఇచ్చాం. చేతనైతే మీ అయ్యను అసెంబ్లీకి తోలు. ప్రతి మహిళ పేరుతో సహా పూర్తి వివరాలు ఇచ్చే బాధ్యత నాది. సభలోకి రారు సన్నాసులు. రమ్మంటే పారిపోతరు. కళ్లల్లో చూడటానికి భయం. ఇంటికాడ పంటరు. ఫాంహౌసలో ఉంటరు. శాసనసభ సమావేశాల్లో మీ అయ్యను రమ్మను.. ఏం చేశామో చెబుతాం" అని సవాల్ విసిరారు. కేసీఆర్ మొట్టమొదట ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు (2014-2019) దాదాపు ఐదేళ్లపాటు ఒక్క మహిళా మంత్రి కూడా లేరని, అప్పట్లో కవిత సోయి ఏమైందని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికలు, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మీకు డిపాజిట్లు వస్తయేమో చూసుకోవాలని మండిపడ్డారు. "కాంగ్రెస్ హయాంలో 60 ఏళ్ల కిందట కట్టిన ప్రాజెక్టులు నేటికీ చెక్కు చెదరలేదు. కానీ, పని మంతుడు పందిరేస్తే కుక్క తోక తగిలి కూలినట్లుగా మేడిగడ్డ పరిస్థితి ఉంది. కుంగిన పిల్లర్లకు మరమ్మతులు చేసి నీళ్లు ఇవ్వాలని కేసీఆర్ చెబుతున్నాడు. కుంగి, బీటలు వారిన పిల్లర్ల నుంచి నీళ్లు ఎలా ఆగుతాయి!? మరమ్మతుల తర్వాత కూడా లీకేజీలు కొనసాగితే ఆ నింద కాంగ్రెస్ ప్రభుత్వంపై వేసేందుకు కుట్రలు పన్నుతున్నారు" అని మండిపడ్డారు. లక్ష కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి కట్టిన కాళేశ్వరం 6 నెలల్లోనే కూలిందని, పిల్లర్లు కుంగినా మేడిగడ్డ నుండి నీళ్లు ఇవ్వాలని పొంతన లేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.

### హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటే నగర బహిష్కరణ..

మెట్రో విస్తరణ పనులు, హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకోవాలని చూసే వారికి నగర బహిష్కరణ శిక్ష విధిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. నగరాభివృద్ధికి సహకరించాలని, కాళ్లలో కట్టె పెట్టే పని చేయొద్దని కోరారు. "రాబోయే వంద సంవత్సరాలకు కూడా గొప్ప నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలన్న ఆలోచనతో ప్రభుత్వం పని చేస్తోంది. నిన్న (శుక్రవారం) చాంద్రాయణగుట్టలో నేను, అసదుద్దీన్ ఒవైసీ మెట్రో విస్తరణకు పునాది రాయి వేసినం. ఆ సమయంలోనే కేంద్రం అనుమతి ఇస్తున్నామని లేఖ పంపింది. కానీ, ఇప్పుడు ఆ ప్రాజెక్టును ఆపండి అని కాళ్లలో కట్టె పెట్టే ఒకాయన ఢిల్లీకి చెప్పిండట. కేంద్రాన్ని ఉసిగొల్పి నగరాభివృద్ధిని అడ్డుకోవడం మంచిది కాదు. ఇట్లాంటి పనులు చేసే వాళ్లకు నగర బహిష్కరణ శిక్ష విధించాల్సి వస్తుంది" అని హెచ్చరించారు. మూసీలో మురుగు నీరు కలవనివ్వబోమని, మూసీలో కలిసే ప్రతి బొట్టు మురుగును శుద్ధి చేసి వదులుతామని స్పష్టం చేశారు. ఉపాధి, అవకాశాల కోసం రోజురోజుకు వచ్చే వారి సంఖ్య పెరిగిపోతోందని, అందుకు తగ్గట్టుగా హైదరాబాద్‌లో వసతులు కల్పించేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికను సిద్ధం చేసిందని తెలిపారు. "వైబ్రెంట్ తెలంగాణ కోసం ప్రణాళిక రూపొందిస్తున్నాం. ఔటర్ వరకు కార్పొరేషన్లు, మునిసిపాల్టీలు, పంచాయతీలను ఒకే గొడుగు కిందకు తెచ్చి.. అన్ని వైపులా ఐటీ, ఫార్మా కంపెనీలు వచ్చేలా చూస్తాం. ఔటర్ నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు సబర్బన్ తెలంగాణ/సబ్ అర్బన్ హైదరాబాద్ కింద నగరాన్ని విస్తరించి రేడియల్ రోడ్లు, వంతెనలు కట్టి విస్తరణ చేస్తాం. వైబ్రెంట్ తెలంగాణ మాస్టర్ ప్లాన్ కోసం అంతర్జాతీయ కన్సల్టెంట్లు ముందుకొచ్చారు. త్వరలో ప్రణాళిక రూపొందిస్తారు. ప్రజల అభిప్రాయం తీసుకొని ముందుకు సాగుతాం" అని వివరించారు.

# ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు

(మొదటి పేజీ తరువాయి..)

విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టును నిర్లక్ష్యం చేయడంతోనే కరువు వచ్చిందని ఆరోపించారు. రాజన్నసిరిసిల్ల జిల్లా వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రాల్లో శనివారం నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. లంకెబిందెలు ఉన్నాయని వస్తే ఉత్త మట్టికుండలే ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారని, లంకెబిందెల కోసం రాత్రిపూట గడ్డపార, తట్టలతో వెతికేవాళ్లను ఏం అంటారని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రాన్ని దొంగ చేతిలో పెట్టారని ధ్వజమెత్తారు. ఈ ఏడాది కాలం లేక కరువు వచ్చిందంటున్నారని, కానీ గతేడాది 14 శాతం అధికంగా వర్షాలు పడ్డాయని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టును రిపేరు చేసి నీళ్లను ఎత్తిపోస్తే.. ఒక్క ఎకరం కూడా ఎండిపోయేది కాదన్నారు. అదే కేసీఆర్ ముఖ్యమంత్రి అయి ఉంటే.. మేడిగడ్డ వద్ద కుంగిపోయిన రెండు పిల్లర్లకు రిపేరు చేయించేవారన్నారు. దేశంలోని 5వేల టిప్పర్లను, 4వేల ప్రొక్లెయిన్‌లను తెప్పించి, కాంట్రాక్టర్‌తో మాట్లాడి రెండు నెలల్లో రిపేరు చేయించి నీళ్లు ఎత్తిపోసేవాడని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

# ఎన్‌డీఏలోకి టీడీపీ-జనసేన

(మొదటి పేజీ తరువాయి..)

అందుకు ఇద్దరు నేతలు అంగీకరించా రని తెలుస్తోంది. త్వరలో జరిగే ఎన్డీఏ భేటీకి తెలుగుదేశం పార్టీ హాజరయ్యే అవకాశం ఉంది. ఈ క్రమంలో వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీతో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కలసి పోటీ చేయనున్నా యి. ఈ మూడు పార్టీల మధ్య పోటీచేసే సీట్ల లెక్క తేలింది. బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో చంద్రబాబు నాయుడు , పవన్ కల్యాణ్ శనివారం నాడు చర్చలు జరిపారు. 50 నిమిషాల పాటు జరిపిన సమావేశంలో సీట్ల సర్దుబాటుపై స్పష్టత వచ్చినట్టు విశ్వసనీయ సమాచారం. రాష్ట్ర, దేశ ప్రయోజనాల కోసం కలిసి పని చేయాలని ముగ్గురు నేతలు నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 175 అసెంబ్లీ, 25 లోక్ సభ స్థానాలు ఉన్నాయి. లోక్ సభ ఎన్నికలపై బీజేపీ దృష్టిసారించింది. ఎక్కువ సీట్లు అడగడంతో చర్చలు సుదీర్ఘంగా కొనసాగాయి. బీజేపీ, జనసేనకు 30 అసెంబ్లీ సీట్లు ఇచ్చేందుకు తెలుగుదేశం పార్టీ అంగీకరించినట్టు వార్తలు వస్తున్నాయి. 145 అసెంబ్లీ నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేయనుంది. 25 లోక్ సభ స్థానాల్లో 8 సీట్లను బీజేపీ, జనసేనలకు ఇచ్చేందుకు టీడీపీ ప్రాథమికంగా అంగీకరించింది. 8 సీట్లలో బీజేపీ ఆరు చోట్ల బరిలోకి దిగే అవకాశం ఉంది. అసెంబ్లీ గురించి బీజేపీ అంతగా పట్టించుకోవడం లేదు. లోక్ సభ సీట్లపై మాత్రం దృష్టిసారించింది. ఎంపీ టికెట్లు ఎక్కువ కావాలని అమిత్ షా కోరారని వార్తలు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్ సభ సీట్లకు సంబంధించి అధికార ప్రకటన రావాల్సి ఉంది. నేషనల్ డెమొక్రటిక్ అలయెన్స్ లోకి టీడీపీ చేరిక ప్రకటన ఏ క్షణమైనా రానుంది. రెండు విడతలుగా ఢిల్లీలో జరిగిన చర్చల్లో ఈ అంశంపై స్పష్టత వచ్చింది. టీడీపీ పదిహేడు పార్లమెంట్ స్థానాల్లో , బీజేపీ ఆరు స్థానాల్లో, జనసేన రెండు లోక్ సభ స్థానాల్లో పోటీ చేయనున్నారు. జనసేన రెండు స్థానాలు కాకినాడ, మచిలీపట్నంగా ఖరారయ్యాయి. రాజంపేట, ఏలూరు, అనకాపల్లి, రాజమండ్రి, అరకు, హిందూపురం నియోజకవర్గాల్లో భారతీయ జనతా పార్టీ పోటీ చేయనుంది. మిగిలిన నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ తరపున అభ్యర్థులు బరిలో ఉంటారు. ఇక అసెంబ్లీ స్థానాల్లోనూ లెక్క కుదిరింది. బీజేపీ, జనసేనకు కలిసి 30 నియోజకవర్గాలు కేటాయించారు. ఇందులో ఇరవై నాలుగు జనసేన, ఆరు బీజేపీ స్థానాల్లో పోటీ చేస్తుంది. ఆ ఆరు నియోజకవర్గాలు ఏమిటేమిటి అన్నదానిపై రాష్ట్ర స్థాయిలో చర్చించి ఖరారు చేసుకుంటారు. ఉదయం పద కొండు గంటల సమయంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అమిత్ షాతో సమావేశం అయ్యారు. సుమారు 50 నిమిషాల పాటు ఏపీ రాజకీయాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై ప్రధానంగా చర్చ కొనసాగింది.

# వ్యవసాయ భూములకే రైతుబంధు

- కొండలు, గుట్టలకు ఇచ్చేది లేదన్న భట్టి
- 12న మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల పథకం



నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-మార్చి9: ఇకనుంచి వ్యవసాయం చేసుకునే వారికి మాత్రమే రైతుబంధును అందిస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క స్పష్టం చేశారు. పడావు బూములకు, కొండలు, గుట్టలు, రోడ్లకు రైతు బంధు ఇవ్వకూడదని నిర్ణయించుకున్నామని స్పష్టం చేశారు. గతంలో రైతుబంధును భారాస ప్రభుత్వం ఐదు నెలలపాటు ఇచ్చిందని, తాము వారి కంటే తక్కువ సమయంలోనే అందజేస్తున్నామని భట్టివిక్రమార్క తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కొండలు, గుట్టలు, రోడ్లకు రైతు బంధు ఇవ్వకూడదని నిర్ణయించామని స్పష్టం చేశారు. ప్రస్తుతం పాత డేటా ప్రకారమే ఇస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళను మహాలక్ష్మిగానే భావించి గౌరవిస్తున్నాం. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. స్వయం సహాయక బృందాలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. 12న మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల పథకాన్ని ప్రారంభించనున్నాం. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు పెట్టుకోవడానికి వారికి అవకాశం కల్పిస్తాం. గత ప్రభుత్వం ఉద్యోగులకు ఎప్పుడూ మొదటి వారంలో జీతాలు ఇవ్వలేదు. రాష్ట్రంలోని ఉద్యోగులందరికీ మార్చి 1న జీతాలు ఇచ్చాం' అని తెలిపారు. గత బీఆర్ఎస్ హయాంలో యాసంగి రైతుబంధు 4 నెలలలోపు కంటే తక్కువ సమయంలో ఎప్పుడూ ఇవ్వలేదన్నారు. గతంలో రైతుబంధును బీఆర్ఎస్ ప్రభుత్వం ఐదు నెలలపాటు ఇచ్చిందని చెప్పారు. ప్రస్తుతం రైతుబంధును పాత డేటా ప్రకారమే ఇస్తున్నామని వెల్లడించారు. ఇంకా ఎవరైనా రైతులకు రైతుబంధు అందకుంటే ఈ నెలఖారులోపు పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రంలో ప్రతి మహిళను మహాలక్ష్మిగా భావించి గౌరవిస్తున్నామని డిప్యూటీ సీఎం చెప్పుకొచ్చారు. ఈనెల 12న మహిళలకు వడ్డీలేని రుణాల పథకాన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు. సూక్ష్మ, చిన్న పరిశ్రమలు పెట్టుకోవడానికి మహిళా సంఘాలకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. స్వయం సహాయక బృందాలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు ఎప్పుడు ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేదన్న మంత్రి.. తాము మార్చి 1 వ తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చామని చెప్పుకొచ్చారు. ఈ నెల 11 న ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ప్రారంభిస్తామని, ప్రతి నియోజకవర్గంలో 3 వేల 500 ఇళ్లను శాంక్షన్ చేస్తామని స్పష్టం చేశారు.

# ఎంపీ వద్దిరాజు మహాశివరాత్రి సందర్భంగా పలు ఆలయాల సందర్శన







**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు గొప్ప దైవభక్తులు.మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం ఉదయం నుంచి శనివారం తెల్లవారుజాము వరకు భక్తిప్రపత్తులతో పలు ఆలయాలు సందర్శించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు.పుణ్య దంపతులు ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీలు మొదట ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరంలో కొలువైన శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర విజయశంకర బాల కనకదుర్గాదేవి శివపంచాయతన క్షేత్రాన్ని,ఆ తర్వాత ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలంలోని నీలాద్రి స్వయంభు శివలింగం శివాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.అటుతర్వాత ఖమ్మం నగరంలోని కొల్వొద్దున ఉన్న గుంటు మల్లేశ్వర స్వామి,రూరల్ మండలం తీర్థాల, కూసుమంచి ఆలయాలను సందర్శించి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేశారు,ఈ సందర్భాలలో రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులను వేద పండితులు శాలువాలతో సత్కరించి ఆశీర్వచనాలు పలికారు.



## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నారి శక్తి ఫిట్నెస్ రన్

కెరటం న్యూస్ మార్చి 9 దుమ్ముగూడెం

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నెహ్రూ యువ కేంద్రం ఖమ్మం వారి సహకారంతో ఎపికర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండల బి. కొత్తగూడెం గ్రామ పంచాయతీ లో శనివారం మహిళలకు నారీ శక్తి ఫిట్నెస్ రన్ కార్య క్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పరుగు పందెంలో పాల్గొన్న మహిళలకు బహు మతులను అందజేసి ప్రోత్సహించారు ఈ బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగాగ్రామ పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ కటిబోయిన వెంకటేశ్వర్లు పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అత్యున్నత శిఖరాలు అధిరోదించాలని అయన కోరారు. ప్రధానంగా చదువుల్లో ముందుకు సాగాలని ఉద్యోగ అవకాశాలు పొందవాలనీ కోరరు .ఈ కార్యక్రమములో ఎ పి క ర్ సంస్థ ప్రతినిదులు ధర్మరాజు, మల్లయ్య , కాళేశ్వరావు , సావిత్రి కిరణ్ బాబు , జాన్ బాబు వెంకటేష్ జి.సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## జీవో నంబర్ 3 పై ముఖ్యమంత్రి ప్రకటన చేయాలి



**కెరటం న్యూస్. మార్చి 10 దుమ్ముగూడెం**

డి ఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసినందున ఏజెన్సీ ప్రాంత ఐదు ఆరు షెడ్యూల్ ప్రాంతాలలో 100 కి 100% గిరిజన అభ్యర్థులతో నియామకాలు చేపట్టేందుకు మార్చి 11వ తేదీన భద్రాచలం వస్తున్న సీఎం రేవంత్ రెడ్డి శ్రీరాముని సాక్షిగా జీవో నెంబర్ 3 పై స్పష్టమైన ప్రకటన చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్ చేసింది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆదివాసి గిరిజనులకు న్యాయం చేస్తానని ఎన్నికలలో హామీ ఇచ్చిందని జీవో నెంబర్ మూడు నీ పునరుద్ధరించకుండా ఉపాధ్యాయ నియామకాలు చేపడితే ఆదివాసీ నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోతారని ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షులు సోంది మల్లు దొర అన్నారు మహబూబాబాద్ పీ టికెట్ ఆదివాసి అభ్యర్థులకే కేటాయించాలిఏశనివారం నాడు దుమ్మగూడెం మండలం సీతానగరం గ్రామ పరిధిలో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ లో అన్ని రాజకీయ పార్టీలు మహబూబాద్ ఎంపీ టికెట్ నీ రాజకీయ పార్టీలు లంబాడి వర్గానికి సంబంధించిన అభ్యర్థులకే ఇస్తున్నాయని ఇప్పటికైనా ఆదివాసులు మేధావులు రాజ కీయ పార్టీలు ఆదివాసులను ఎంత చిన్నచూపు చూస్తున్నారో గమనించాలని హితవు పలికారు లంబాడి అభ్యర్థుల తో ఆదివాసి గ్రామాలలో రాజకీయ పార్టీ నాయకుల వస్తే ఆదివాసీలంతా ఏకమై తరిమి కొట్టాడా నికి సిద్ధ పడాలన్నారు అవసరమైతే స్వతంత్ర అభ్యర్థిగా ఆదివాసిని ఎంపీగా పోటీలో నిలబెట్టి మన సత్తా చూపాలనీ అన్నారు ఈనెల 11 వ తారీఖున భద్రాచలం రానున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ని కలిసి ఏజెన్సీ చట్టాల అంశాలపై జీవో నెంబర్ 3ని పునరుద్ధరణ చేయుట కొరకు మహబూబాబాద్ ఎంపీ టికెట్ ఆదివాసి అభ్యర్థికే ఇప్పించాలని పలు సమస్యల తో కూడిన వినతి పత్రం ఇవ్వడానికి ఆదివాసి సమాజం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో ఆదివాసీ యూత్ లీడర్ తెల్లం హరికృష్ణ డివిజన్ కార్యదర్శి కోరం మురళి కారం నవీన్ వాగే అల్లేష్ వాగే వెంకటేష్ పాల్గొన్నారు

# రాజ్యాంగ హక్కుల్ని మహిళల హక్కుల్ని కాలరస్తున్న బీజేపీ

**దాని మిత్రపక్షాలకు వ్యతిరేకంగా పోరాడుదాం**

**ప్రగతిశీల మహిళా సంఘం పిలుపు**

**కెరటం న్యూస్ మార్చి 9 దుమ్ముగూడెం**



రాజ్యాంగ హక్కులను మహిళల హక్కులను కాలరాస్తున్న బిజెపి దాని మిత్రపక్షాల కు వ్యతిరేకంగా పోరాడుదామని ప్రగతిశీల మహిళా సంఘం ( పి ఓ డబ్ల్యు ) అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పిలుపునిచ్చింది.ప్రగతి శీల మహిళ సంఘం (పి ఓ డబ్ల్యు ) జాతీయ కమిటి పిలుపులో భాగంగా మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం సందర్భంగా శనివారం దుమ్ముగూడెం మండలం, లక్ష్మీ నగర్ లో మహిళ సదస్సు నిర్వహించారు ఈ సదస్సుకు భద్రాచలం డివిజన్ అధ్యక్షురాలు కొడెం రాధ అధ్యక్షతవహించగా సదస్సు లో షీలా మహిళా సంఘం భద్రాచలం డివిజన్ గౌరవ అధ్యక్షురాలు పెద్దగొని ఆదిలక్ష్మీ, డివిజన్ కార్యదర్శి సున్నం భులక్ష్మి పాల్గొని మాట్లాడుతూ..దేశం లో ఫాసిస్ట్ నిర్బంధ పాలన సాగుతుందని మహిళ రిజర్వేషన్ పెరుతో 2024 ఎన్నికలలో మహిళ ఓట్లను పొందడానికి కేంద్రంలో మతోన్మాద బీజేపీ ప్రభుత్వం ముమ్మర ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు దేశం లో మహిళ భద్రతను, మహిళ చట్టలను పక్కన పెట్టి మహిళలను వంటింటి కుందేలు లా మార్చడానికి చేదలు పట్టిన , కాలం చెల్లిన మనుధర్మ శాస్త్ర సిద్ధాంతాన్ని రాజ్యాంగ బద్ధం చెయ్యడానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం కుట్రపూరిత అలోచ చేస్తోందనీ అన్నారు. భద్రాచలం, పినపాక నియోజకవర్గాలలో ఇండ్లు లేని మహిళలు ఎందరో ఉన్నారని, వారిలో కొంతమంది ప్రగతి శీల మహిళ సంఘం ఆధ్వర్యం లో కృష్ణసాగర పంచాయితీ పరిధిలో సీతారామ కాల్వ పక్కన గడ్డిగుడిసెలు వేసుకుని ఆ గ్రామానికి చింతా లక్ష్మీ నగర్ అని నామకరణ చేసుకుని కటిక చీకటిలో కనిస%శీ% నీటి వసతి లేని పరిస్థితుల్లో రెండు సంత్సరకాలంగా జీవిస్తున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం వారిని పట్టించుకున్న పాపాన పోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అనేక మార్లు ఈ చింతా లక్ష్మీ నగర్ వాసులకు నీళ్లు, విద్యుత్ వసతులు తక్షణామే కావాలని స్థానిక ఎమ్మెల్యే, అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ కనీసం స్పందన లేదనీ వారు అన్నారు తెలంగాణ రాష్ట్రం లో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఒకటైన గృహా లక్ష్మీ పథకం క్రింద ఇండ్లు లేని మహిళలకు స్థానిక భద్రచలం, పినపాక నియోజకవర్గ పరిధిలో కృష్ణ సాగర్ పంచాయితీ పరిధిలో రాంపురం లోని సర్వే నంబర్ 4/12 లో గల ప్రభుత్వా స్థలం లో టౌన్ షిప్ ఏర్పాటు చెయ్యాలని వారు డిమాండ్ చేశారు. భద్రాచలం పుణ్యక్షేత్రం దగ్గరలో ఉన్నందున ప్రభుత్వం ఈ టౌన్ షిప్ ఏర్పాటు చేస్తే ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంటుంది రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఈ టౌన్ షిప్ ఏర్పాటు చెయ్యాలని వారు ఈ సందర్భం ప్రభుత్వాన్నీ కొరారు. ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో మార్చి 10న అశ్వపురం, 11న బూర్గంపాడు మండల స్థాయి సదస్సులతో పాటు 15న భద్రాచలం డివిజన్ లో జరిగే డివిజన్ స్థాయి సదస్సుకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని ఈ సందర్భంగా మహిళలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ ఉపాధ్యక్షురాలు కురసం సుజాత, రాపర్తి లక్ష్మీ, బండ్ల కమల, నాయకులు పర్సిక వెంకట రమణ, సోడే అచ్చెమ్మ, గలిగి నర్సమ్మ, తెల్లం బతుకమ్మ, బిళ్ళ చంద్రకళ, మోతుకురి అంజలి, కణితి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు

# మల్లారెడ్డికి ముందుంది ముసళ్ల పండగ..

**అక్రమాలను బయటపడెతాం: మైనంపల్లి**

**కెరటం న్యూస్ మేడ్చల్,మార్చి9)**

మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిల అక్రవ  ాలన్నీ బయటపెడతామని, ఇది కేవలం శాంపిల్ మాత్రమేనని, అసలు కథ ముందున్నదని మాజీ ఎమ్మెల్యే లు మైనంపల్లి హన్మం తరావు, సుధీర్‌రెడ్డి, టీపీసీసీ ఉపా ధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డిలు తెలిపారు. చిన్నదామర చెరువు ఎఫ్‌టీఎల్‌లో రాజశేఖర్‌రెడ్డి అక్రమంగా నిర్మా ణాలు కట్టాడని, కూల్చివేయాలని 2011లోనే బీజేపీ, సీపీఎం, బీఆర్ఎస్ వాళ్లు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జేఏ సీగా ఏర్పాటై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని వారు వివ రించారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం కూల్చివేతలు జరు గుతున్నాయని, కూల్చివేతలకు సీఎంకు గాని ఎవ్వరికి గాని ఎటువంటి సంబంధం లేదన్నారు. ఇదిలావుంటే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘోర ఓటమిని చవిచూశాక పరిస్థితులు ఒక్కసారిగా మారిపోతున్నాయి. ఇప్పుడు పార్ల మెంట్ ఎన్నికలే టా÷–గ్గ్ం÷ట్‌గా అటు కాంగ్రెస్.. ఇటు బీఆర్ఎస్, బీజేపీలు సత్తా చాటడానికి వ్యూహ రచన చేస్తు న్నాయి. ఈ క్రమంలో అటు నుంచి ఇటు.. ఇటు నుంచి అటు జంపింగ్‌లు చేస్తున్నారు. సరిగ్గా ఈ పరిస్థితుల్లో మాజీ మంత్రి మల్లారెడ్డి కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవ డానికి సన్నాహాలు చేస్తున్నారన్న వార్త రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనం అయ్యింది. అన్నీ అనుకున్నట్లు జరిగితే అతి త్వరలోనే బీఆర్ఎస్‌కు బై.. బై చెప్పేసి ఢిల్లీ వేదికగా కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారని అటు బీఆర్ఎస్.. ఇటు కాంగ్రెస్‌లో చర్చే జరుగుతోంది. దీనికి తోడు ఇలా వార్తలు వస్తున్నప్పుడే తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డితో భేటీ కావడం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది.



## కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్‌కి విప్లవ జోహార్లు అర్పించిన మాస్ లైన్ ప్రజాపంద పార్టీ

**(కెరటం న్యూస్ మార్చి 9 దుమ్ముగూడెం)**

వీటితో ప్రజల ఆశాజ్యోతి కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ ( రావన్న) ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపందా పార్టీ ఆధ్వర్యంలో విప్లవ జోహార్లు అర్పించారు దుమ్ముగూడెం మండలం చిన్నారుల గూడెంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద ఆధ్వర్యంలో కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న 8 వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మండల కార్యదర్శి సాయి అన్న ఆయన చిత్రపటానికి పూలమాలలు అనంతరం ఆయన మాట్లాడుతూ భూమి కోసం బుక్తి కోసం విముక్తి కోసం తాగునీరు సాగునీరు గుడి బడి అందించలేని పాలక ప్రభుత్వాల మీద తిరుగుబాటు జెండా ఎగరవేసి 48 సంవత్సరాలు అజ్ఞాత జీవితం గడిపాడనీ పీడిత తాడిత ప్రజల కోసం పోరాటం చేశాడనీ అన్నారు ప్రజల కోసమే బతికాడు ప్రజల కోసమే అలర్పించారని కొనియాడారు కార్పొరేట్ వ్యవస్థను నాశనం చేసి కార్మిక కర్షక రాజ్యం కోసం పోరాడట చేయడమే రవన్నకు నిజమైన నివాళులు అన్నారు ఈ కార్యక్రమంలో మాసు లైన్ మండల నాయకులు రామచిట్టి కన్నయ్య రమేష్ లక్ష్మి రాజేష్ రోజా రత్తమ్మ తదితరులు పాల్గొన్నారు

## విజయ ఇంజనీరింగ్ విద్యార్థుల విజయభేరి

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్ ప్రతినిధి**


శుక్రవారం విడుదల చేసిన 2023-24 విద్యా సంవత్సరం %×/×% బీటెక్ రిజల్ట్స్ లో విజయ ఇంజనీరింగ్ విద్యార్థులు జె ఎన్ టి యు హెచ్ పరిధిలో విజయ దుందుభి మోగించారు. అన్ని విభాగాల విద్యార్థులు అధిక ఉత్తీర్ణతా శాతాన్ని సాధించడమే కాకుండా, విద్యార్థినులు ఏ. శ్రీ ప్రవళిక 92.58శాతం, సిహెచ్. సంజన 91.05శాతం, సిహెచ్. హేమ శ్రీ 90.53శాతం, అత్యధిక పర్సంటైల్ సాధించి యూనివర్సిటీ పరిధిలో ర్యాంకుల పంట పండించారు. అంతేకాకుండా ఖమ్మం జిల్లాలోని ఎక్కువ ఉత్తీర్ణత శాతాన్ని సాధించి కళాశాలకు గర్వకారణంగా నిలిచారు. కళాశాల వైస్ చైర్ పర్సన్ విజయలక్ష్మి విద్యార్థులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి చిన్నయ్య, ఎకడమిక్ డీన్ శ్రీనివాసరావు, హెచ్ అండ్ ఎస్ అధిపతి డాక్టర్ పి హరి ప్రసాద్ మరియు వివిధ విభాగాల అధిపతులు విద్యార్థినీ విద్యార్థులను అభినందించి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.



## డిప్యూటీ సీఎం చొరవతో గ్రామానికి మహర్దశ

**(ముదిగొండ, మార్చి 9, కెరటం న్యూస్)**

వనంవారి కిష్టాపురం గ్రామంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవతో కిష్టాపురం గ్రామం లో ఉన్న అన్ని రోడ్లు మరియు డబల్ బెడ్ రూమ్ లో ఉన్న అన్ని రోడ్లు కూడా సిసి రోడ్లు వెయ్యాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఎస్సీ సెల్ అధ్యక్షుడు పనితి పాపారావు ఆధ్వర్యంలో ఈరోజు డబుల్ బెడ్ రూమ్ లో సీసీ రోడ్డు శంకుస్థాపన చేయుట జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పొదిలి తిరుపయా ఎంపిటిసి తమ్మలపాటి సరస్వతి సోషల్ మీడియా కోఆర్డినేటర్ మల్లెల అజయ్ గ్రామ ఇంచార్జ్ బాబు రామ్ రెడ్డి ఎన్నారై దమ్మలపాటి మార్క్స్ .బీసీ సెల్ అధ్యక్షుడు బత్తిని పుల్లయ్య టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు తుల్లూరి జీవన్ మాజీ ఎంపీటీసీ ఏటుకురి వెంకటేశ్వర్లు పర్ణకోల ప్రసాద్ పర్ణకోల నరేష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ అభ్యర్థి బక్కా జడ్సన్ మేనిఫెస్టో విడుదల

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని జడ్సన్ విజ్ఞప్తి**

**ఖమ్మం టౌన్, మార్చి9, కెరటం న్యూస్**

ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్పార్టీని బలపరుస్తున్న ఎమ్మెల్సీ ఎ గ్రాడ్యుయేట్స్ అభ్యర్థి బక్కాజడ్సన్ తన మ్యానిఫెస్టోను విడుదల చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి తెలంగాణలో రాజకీయపార్టీలు సిండికేట్గా మారాయని ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా తన మ్యానిఫెస్టో రూపొందించామని త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి జరిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంగవైకల్యం తనకు ఉన్నప్పటికి ప్రజలకు సేవాచేయాలన్నా దృఢసంకల్పంతో ప్రజల పక్షాన వినిపించే గొంతుకగా తనను అత్యధిక మెజార్టీతో మొదటి పాదాన్యత ఓటు వేసి అఖండ విజయాన్ని చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. నానాటికి రాజకీయ కలుషిత పెరిగి పోతుందని ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక యువత పెడదారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందరికి విద్య ఉద్యోగ అవకాశాలు సామాజిక భద్రత పేదవాడికి అవసరమైన కూడు, గూడు నీడ వంటి సౌకర్యాలను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నప్పటికి వాటిని విస్మరించుచున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పట్టభద్రుల ఆకాంక్షకు అనుగుణంగా చీకటిపై తను నిత్యం పోరాటం చేస్తూనే ఉన్నారని ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తనను రూపొందించిన మ్యానిఫెస్టో ప్రజలకు ఆమోద యోగ్యంగా ఆకర్షణగా ప్రజ సమస్యల పరిష్కారం దిశగా ఉన్నాయన్నారు. తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఆర్టీఐ కార్యకర్త కోయిని వెంకన్న, సామాజిక కార్యకర్తలు జ .రామనాథము, సుమన్, ఐఎన్ టియుసి మెడికల్ వింగు నాయకులు కెవిరామారావు, సామాజిక కార్యకర్తలు బి. రాము, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా పడి 15 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. శనివారం తెల్లవారుజా మున మండ లంలోని లోక్యతండా జాతీయ రహదారిపై అదుపుతప్పి ట్రావెల్స్ బస్సు బోల్తా పడింది. దీంతో బస్సులో ప్రయాణి స్తున్న 15 మందికి తీవ్ర గాయాలు అయినట్లు సమా చారం. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చి క్షతగా త్రులను ఆసుపత్రికి తర లిం చారు. హైదరాబాద్ నుంచి రాజ మండ్రికి వెళ్తుండ గా ప్రమా దం చోటుచేసుకుంది. ప్రమా ద సమయంలో బస్సులో మొత్తం 30 మంది ఉన్నట్లు సమాచారం.కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రాజ్యసభ సభ్యులు వద్దిరాజుకు అభినందలు తెలిపిన టీయూడబ్ల్యూయుజే(టీజేఎఫ్)





**(ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్)**

ఇటీవల రెండవసారి రాజ్యసభ సభ్యునిగా ఎన్నికయిన వద్దిరాజు రవిచంద్ర(గాయత్రి రవి) ను టీయూ డబ్ల్యూయుజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిల ఆధ్వర్యంలో శనివారం వద్దిరాజు స్వగృహం లో యూనియన్ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువతో సత్కరించడం జరిగింది.ఈసందర్భంగా జర్నలిస్టులు వద్దిరాజు రవిచంద్ర తో మాట్లాడారు.భవిష్యత్ లోప్రజాకాంక్ష మేరకురాజకీయ పరంగా మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీను, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి వనం నాగయ్య, షేక్.జానీపాషా, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు,మీడియా ఇంచార్జ్ పెరబోయిన తిరుపతి రావు,జిల్లా నాయకులు ముత్యాల కోటేశ్వరరావు,మందుల ఉపేందర్, జీవన్ రెడ్డి,వెంకట కృష్ణ,మురళి తదితరులు పాల్గొన్నారు.



## మహాఅన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన మల్లు నందినివిక్రమార్క

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం పట్టణంలో శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ గుంటుమల్లేశ్వర స్వామి దేవస్థానము నందు ఈరోజు మధ్యాహ్నం మహా శివరాత్రి సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన డీప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినివిక్రమార్క అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు వడ్డించారు.వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య గారు రాయల నాగేశ్వరరావు, బాలగంగాధర్ తిలక్ గారు, వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయ కులు ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘాలు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వాణిజ్య కేంద్రంగా విరాజిల్లుతోన్న పాల్వంచ



### పాల్వంచ వ్యాపారస్థులతో బీజేపీ నేత వినోద్ రావు సమావేశం

**(ఖమ్మం, కొత్తగూడెం బ్యూరో, కెరటం న్యూస్)**

పారిశ్రామిక, వాణిజ్య కేంద్రంగా పాల్వంచ అభివృద్ధి చెందడంతో వ్యాపారుల పాత్ర అమూల్యమైనదని ఖమ్మం జిల్లా బిజెపి పార్లమెంట్ నాయకులు తాండ్ర వినోద్ రావు అన్నారు. నరేంద్ర మోడీ గారి నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం వ్యాపార, వాణిజ్య వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉందని అయన చెప్పారు. పాల్వంచలో పట్టణ వ్యాపారస్తులను వినోద్ రావు మర్యాదపూర్వకంగా కలిసుకుని వారి సమస్యలను సావధానంగా విన్నారు. సమస్యల పరిష్కారంలో తనవంతు పాత్ర పోషిస్తానని చెప్పారు. పాత విజయభాస్కర్ హోటల్ లైన్ లో ఉన్న బీసీ సంఘం నాయకులతో కూడా అయన సమావేశమయ్యారు. బీసీ కులాలకు సంబంధించిన సమస్యలను స్థానిక బీసీ నాయకులు వినోద రావు గారికి తెలియజేసారు. ఈ సమస్యలన్నీ కూడా పరిష్కారం చేస్తానని వినోద్ రావు హామీ ఇచ్చినారు. పట్టణంలోని గట్టాయగూడెంలో ఉన్న అయ్యగార్ల సంఘం సభ్యులు వింజమూరి మురళీకృష్ణమాచార్యులు వేణు కుమార్ ఆచార్యులు మరియు ఎస్ వి గోపాలచార్యుల ఆధ్వర్యంలో అయ్యగారితో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. పర్యటనలో భాగంగా శాస్త్రి నగర్ లో ఉన్న భజన మందిర్ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు స్థానిక బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొలిశెట్టి వెంకటేశ్వర్లు, మాలోతు ప్రశాంత్ నాయక్, పాపావత్ నరేందర్, బియ్యాన్ని విజయ్, రవికిరణ్, మాదారపు లక్ష్మణ్ పాల్గొన్నారు.





## రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మల్లు నందిని

**కూసుమంచి, కెరటం న్యూస్ ప్రతినిధి**

కూసుమంచి మండలంలోని రామలింగేశ్వర (గణపేశ్వర స్వామి) స్వామివారి ఆలయంలో మహా శివరాత్రి సందర్భంగా ఈరోజు మధ్యాహ్నం శివలింగాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన డీప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినివిక్రమార్క అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామి వారి చిత్ర పటాన్ని, ప్రసాదాలు అందించారు ఆలయ కమిటీ సభ్యులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాయల నాగేశ్వరరావు, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘాలు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ సంగమేశ్వర స్వామి వారిని దర్శించుకున్న నందినివిక్రమార్క



**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా ఈరోజు ఉదయం సంగమేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన డీప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌం డేషన్ చైర్మన్ మల్లు నందినివిక్రమార్క అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి ప్రసాదాలు అందించారు.వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మహిళా జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, రాయల నాగేశ్వరరావు, పొట్ల మాధవి మరియు వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతి నిధులు అనుబంధ సంఘాలు నాయకులు కార్య కర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు ఎర్రవరం ఆలయ సందర్శన



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ఎర్రవరం ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.కోదాడ మండలం ఎర్రవరంలో కొలువైన స్వయంభు శ్రీబాల ఉగ్ర లక్ష్మీనరసింహా స్వామి ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా పూజారులు,మున్నూరుకాపు ప్రముఖులు ఆత్మీయ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పుణ్య దంపతులు ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీలు తమ గోత్రనామంతో ప్రత్యేక పూజలు చేశారు,వేద పండితులు శాలువాలతో సత్కరించి, ఆశీర్వచనాలు పలికారు,తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఎర్రవరం ఆలయ అభివృద్ధికి పుణ్య దంపతులు ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీలు 52వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు.ఈ సందర్భంగా పూజారులు నరసింహా మూర్తి చార్యులు, శ్రీనివాసాచార్యులు, ఆలయ సిబ్బంది తారక్, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర నాయకులు ఆవుల రామారావు,జాబిశెట్టి చంద్రమౌళి,పోశం పూర్ణయ్య,కత్తి వెంకటేశ్వర రావు,బుర్రా చంద్రమౌళి తదితరులు ఎంపీ రవి చంద్రకు ఘన స్వాగతం పలికారు.ఎంపీ రవిచంద్ర వెంట మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, ప్రముఖులు ఆకుతోట ఆదినారాయణ,నానబాల హరీష్,గోపాల్, చంద్రశేఖర్, చెన్నయ్య,నరేష్ తదితరులు ఉన్నారు.



## ఎడ్ల పందాలను ప్రారంభించిన సీఐ మధు, కాంగ్రెస్ నాయకులు

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఎడ్ల పందాలను ప్రారంభించిన మధిర సీఐ మధు, టౌన్ ఎస్ఐ సంధ్య, మధిర మాజీ వ్యవసాయ శాఖ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు రంగా హనుమంతరావు, మాజీ శివాలయం చైర్మన్ పాటిబండ్ల సత్యం బాబు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, దుంప వెంకటేశ్వర రెడ్డి, దారా బాలరాజు, అద్దంకి రవికుమార్,కోట డేవిడ్ మొండిదాక సుధాకర్,మునుగోటి వెంకటేశ్వర్లు, కర్నాటి రామారావు, పారుపల్లి విజయ్, కర్లపూడి వాసు,నిడమానూరు వంశీ, యన్నం కోటేశ్వరావు,ఐలూరు సత్యనారాయణ రెడ్డి,బెజవాడ రవిబాబు, ఆదిమూలం శ్రీనివాసరావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, చిలువేరు బుచ్చిరామయ్య, తేజావత్ బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు మేళ్లచెర్వు ఆలయ సందర్శన



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు శనివారం సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండల కేంద్రంలో కొలువైన శ్రీరామ లింగేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు.మున్నూరుకాపు సంఘం ప్రముఖులు జే.వెంకటేశ్వర రావు (జేవీఆర్) నాయకత్వంలో స్థానిక నాయకులు, ఆలయ సిబ్బంది, పూజారులు ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ పుణ్య దంపతులకు గజ మాల వేసి మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు తమ గోత్రనామంతో ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు,ఆయల సిబ్బంది శాలువాలతో సత్కరించగా,వేద పండితులు ఆశీర్వచనాలు పలికారు, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## నూతన ఉపాధ్యాయులకు అభినందనలు



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

టీఎస్ యుటిఎఫ్ మధిర మండల శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ఉపాధ్యాయ కుటుంబాలకు చెందిన ఇటీవల నూతనంగా గురుకుల ఉపాధ్యాయులుగా నియామక పత్రాన్ని అందుకున్న వారిని టీఎస్ యూటీఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, మధిర ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ రావిరాల లక్ష్మణరావు, మధిర మండల అధ్యక్ష కార్యదర్శులు %ూ%. వినోద్ రావు, ఈ వీరయ్య ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ సభ్యులు అందించిన, ఉపాధ్యాయ వృత్తి వారసత్వాన్ని కొనసాగిస్తూ పోటీ పరీక్షలలో అత్యంత ప్రతిభ కనబరిచి, గురుకుల ఉపాధ్యాయులుగా నియామకం కావటం అభినందనీయం అన్నారు.నియామక పత్రం అందుకున్న సిరిమళ్ళ ప్రవీణ్ - టీజీటీ సాంఘిక శాస్త్రం, బాజోజు శృతి - టిజిటి ఇంగ్లీష్, వేల్పుల కృష్ణాయమ్మ - పిజిటి తెలుగు లను, వారి వారి స్వగృహం లో ప్రత్యక్షంగా కలిసి యూటీఎఫ్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయ కుటుంబ నేపథ్యం ఉన్న వీరికి ఆయా కుటుంబ సభ్యులు సిరిమళ్ళ రాజారావు దయానందకుమారి, బాజోజు జ్ఞానేశ్వర చారి, నీలం బాలస్వామి నీలం రమేష్ ల %వ%ప్రోత్సాహం మార్గదర్శకత్వం ఉపయోగపడినదని కొనియాడారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో టీఎస్ యూటీఎఫ్ మధిర మండల మహిళా కార్యదర్శి జిబిఎంఎస్ రాణి, కాంప్లెక్స్ శాఖ కన్వీనర్స్ చెదే రాణి, డి కవిత మండల ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీం, కోశాధికారి బి చెన్నయ్య, కార్యదర్శులు సిహెచ్ సాధు సమాధానం, దనిశెట్టి భాస్కరరావు తదితరులు ఉన్నారు.




## మహాశివరాత్రి తిరుణాలకు వచ్చే భక్తులలకు వైద్య శిభిరం

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

మహా శివరాత్రి తిరునాళ్ల సందర్భంగా మధిర శివాలయం ప్రాంగణంలో ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వరికూటి సుబ్బారావు ఆదేశాలు మేరకు మండల పీహెచ్ సి వైద్యులు డా. పృథ్వీ రాజ్ నాయక్ ఆధ్వర్యంలో పారా మెడికల్ సిబ్బంది సంయుక్త%శీ%గా గత రెండు రోజులు నుండి ఉచిత వైద్య శిభిరం నిర్వహిస్తూ తిరునాళ్లకు వచ్చిన భక్తులకు ప్రథమ చికిత్స అందిస్తూ ఆరోగ్య సూత్రాలు బోధిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యురాలు డా. హేమలత ఆరోగ్య పరివేక్షకులు హెచ్ఎస్ సుబ్బలక్ష్మి హెచ్ఎస్ లంకా కొండ య్య హెచ్ఇఓ సనప గోవింద్ హెచ్వి కౌసల్య ఎఎన్ఎమ్ లు ఆశ కార్యకర్తలు షిఫ్ట్ ల వారిగా క్యాంపు నిర్వహించడం జరుగుతుంది. చిత్ర పటాలు ద్వారా లంకా కొండయ్య బృందం ప్రత్యేక%శీ%గా ఆరోగ్య అవగాహన చేస్తున్నారు. ప్రధమ చికిత్స చేసి అత్యవసర సమయంలో 108కి కాల్ చేయండి అని సిబ్బంది సూచనలు ఇస్తున్నారు. దేవాలయం కమిటీ ఆరోగ్య సిబ్బందికి అన్ని ఏర్పాట్లు చేసినారు. ఈ కార్యక్రమం లో మెడికల్ సిబ్బంది ఎఎన్ఎమ్ వి విజయకుమారి. జె వి